#నీకేవేవో పూలూ పూస్తూనే ఉన్నాయి#

ప్రతిరోజూ వసంతం నిన్ను చూస్తూనే ఉంది

నీకేవేవో పూలూ పూస్తూనే ఉన్నాయి

వెన్నెల రెక్కలు విప్పి నీపై వాలుతూనే ఉంది

ఇంకేవో పళ్ళూ, పరిమళాలూ నీలో పల్లవిస్తూనే ఉన్నాయి

నీవేవో ఆశల వాసనల వైపు దృష్టి సారిస్తూనే ఉన్నావు

సుగంధం నీ ఆలోచనల్లోనే ఆగిపోతూనే ఉంది

నీవేపక్షమూ ధరించకుండానే ఎగరలేదంటూనే ఉన్నావు

నీ మాటలు గాడ్పులై కారు కూతలు కూస్తూనే ఉన్నాయి.

నీవసలే మసలే చూపులు,

నీకసలే విసుగే పడిగాపులు.

నీవెవరో నీకే తెలియని పరితాపము

నీకై నీలో రగిలే విరహాగ్నులు

వర్షించని మేఘాలనూ వర్షించనీ...

చివురించని మోడులనూ చివురించనీ...

రగిలించని సమిధలనూ రగిలించనీ...

విహరించని తుమ్మెదలనూ విహరించనీ ..

నీవలెనే నీవలెనే

నర్తించని నాదాలనూ నర్తించనీ....

హర్షించనీ మయూరమై హర్షించనీ...

సృష్టించనీ రసకేళీ రాగాలనూ సృష్టించనీ...

పరాశ్రీ...16122024

పరాశ్రీ